వాడవాడలా త్రివర్ణ రెపరెపలు

జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోను గురువారం 78వ స్వాతంత్ర్య సంబరాలు అంబరాన్నంటాయి. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా పార్టీల ఆఫీసులు, నాయకుల క్యాంపు కార్యాలయాల వద్ద ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. నాయకులు, అధికారులు పాల్గొని జాతీయ పతాకాలను ఎగురవేసి, వందనం సమర్పించారు.



సంగారెడ్డి : పరేడ్ గ్రౌండ్‌లో గన్‌ను పరిశీలిస్తున్న మంత్రి దామోదర, పక్కన కలెక్టర్ క్రాంతి, ఎస్పీ రూపేష్



నారాయణఖేడ్: జెండా ఎగురవేసి వందనం చేస్తున్న ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి



రామచంద్రాపురం(పటాన్‌చెరు): జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో జరిగన వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



సదాశివపేట(సంగారెడ్డి): సదాశివపేట మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న చైర్ పర్సన్ అపర్ణ పాటిల్



కంది(సంగారెడ్డి): బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి తపాలా కార్యాలయంలో జెండాలతో ఉద్యోగులు



సంగారెడ్డి రూరల్: బీజేపీ కార్యాలయంలో జెండా ఎగురవేసిన అధ్యక్షురాలు గోదావరి



పటాన్‌చెరు టౌన్: డీఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



హత్నూర(సంగారెడ్డి): హత్నూర ఎంపీడీఓ కార్యాలయంలో జెండాను వందనం చేస్తున్న జెడ్పీ డిప్యూటీ సీఈఓ స్వప్న



ఝరాసంగం(జహీరాబాద్): విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న అధికారులు, నాయకులు



కల్హేర్(నారాయణఖేడ్): జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శివ శ్రీనివాస్



కంగ్టి(నారాయణఖేడ్): కంగ్టిలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



పటాన్‌చెరు: జెండాను ఆవిష్కరించి, వందనం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, సభ్యులు

అన్నివర్గాల సంక్షేమానికి కృషి

పటాన్‌చెరు: అన్ని వర్గాల సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మైత్రి మైదానంలో ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. సమర్థమైన ప్రజాస్వామిక పాలన ద్వారానే అన్ని వర్గాలు అభివృద్ధిని సాధిస్తాయన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందించడం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో మిగిలిన హామీలను సైతం అమలు చేస్తామని తెలిపారు. 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతుతోందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ అందరినీ అలరించాయి. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ యాదగిరి, బల్దియా డిప్యూటీ కమిషనర్ సురేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జెడ్పీటీసీ జైపాల్, మాజీ కార్పొరేటర్ సపానాదేవ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



రాయికోడ్(అందోల్): జాతీయ జెండాను ఎగురవేస్తున్న యువజన సంఘం నాయకులు



రామచంద్రాపురం(పటాన్‌చెరు): భెల్ టౌన్‌షిప్‌లోని అంబేడ్కర్ స్టేడియంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న ఈడీ కేబీ రాజా



న్యాల్‌కల్(జహీరాబాద్): జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ భూపాల్



న్యాల్‌కల్(జహీరాబాద్): విద్యార్థులు ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



మునిపల్లి(అందోల్): మునిపల్లి ఎంపీడీఓ హరినందన్‌రావు



జహీరాబాద్: కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఆర్డీఓ రాజు

క్లుప్తంగా

విద్యార్థినులకు నగదు బహుమతి



నగదు అందజేస్తున్న దాతలు

రాయికోడ్(అందోల్): స్థానిక కస్తుర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన ఇద్దరు బాలికలకు నగదు బహుమతి అందజేశారు. గ్రామంలోని సాయిరామ్ మెడికల్ నిర్వాహకుడు కె.ఆంజనేయులు ప్రిన్సిపాల్ దీపికతో కలిసి విద్యార్థులు బి.శ్రీదేవి, ఎ.నిఖితకు రూ.2,500 చొప్పున అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, టీచర్లు, పూర్వ విద్యార్థులు హన్మంత్‌రావు, మొగులప్ప, సాయిరామ్ ఉన్నారు.

క్షీరాభిషేకం



నాయకుల ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేస్తున్న రైతులు, నాయకులు

నారాయణఖేడ్: ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గురువారం రూ.1.50లక్షల నుంచి రూ.2లక్షలలోపు ఉన్న పంట రుణాలు మాఫీ చేయడంపై మండలం అనంతసాగర్‌లో రైతులు సంబురాలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి చిత్రపటాల ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): మండల పరిధిలోని కొల్కూర్ గ్రామంలో గురువారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. జిల్లా కార్యదర్శి అశోక్, మల్లేశం, శ్రీనివాస్, సురేష్, ప్రదీప్, పవన్, సంపత్, సందీప్ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు



ట్రాన్స్ జెండర్స్‌తో మాట్లాడుతున్న సీఐ

పటాన్‌చెరు టౌన్: ట్రాన్స్ జెండర్స్ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు చేపడతామని సీఐ ప్రవీణ్ రెడ్డి హెచ్చరించారు. పటాన్‌చెరు పారిశ్రామిక వాడలో కొంతకాలంగా ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు, ఇతర రహదారుల పక్కన ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. ఈ క్రమంలో గురువారం వారిని పిలిపించారు. సీఐ వారికి అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ జీవించాలన్నారు. సమాజంలో మంచి నడవడికతో గుర్తింపు తెచ్చుకోవాలన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు పురస్కారం

జహీరాబాద్: జహీరాబాద్ ఆర్టీసీ బస్సు డిపోలో ఉత్తమ సేవకులకు డిపో మేనేజర్ జాకీర్ హుసేన్ అవార్డులను ప్రదానం చేశారు. గురువారం డిపో ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ సేవకులకు, ఇంధనం పొదుపు చేసిన ఉద్యోగులు, కార్మికులకు నగదు పురస్కారంతో పాటు ప్రగతి చక్ర అవార్డు, ప్రశంసా పత్రాలను అందజేశారు.



ఉత్తమ పురస్కారాలను అందజేస్తున్న డిపో మేనేజర్ జాకీర్ హుసేన్

పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న లింగాయత్ సమాజ్ సభ్యులు

జహీరాబాద్: వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీన రాచన్న స్వామి దేవాలయానికి నిర్వహించ తలపెట్టిన పాతయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. గురువారం కోహీర్ మండలంలోని బండంపేట గ్రామంలో గల రాచన్నస్వామి దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ మేరకు పోస్టర్ ఆవిష్కరించారు. జహీరాబాద్ పట్టణంలోని రాచన్న దేవాలయం నుంచి పాదయాత్రను చేపట్టనున్నారు. యాత్రలో లింగాయత్ సమాజ్, హరేరామ హరే క్రిష్ణ సభ్యులు పాల్గొంటారని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో లింగాయత్ సమాజ్ నాయకులు జయప్రకాష్, అరుణ్, శ్రీనివాస్, బీజేపీ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్ గుప్తా, చేతన్, రాకేష్, శివకుమార్, విఠల్, ఆలయ ఈఓ శివరుద్రప్ప పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ బంగ్లాదేశ్ దాడులపై బాలుడి నిరసన



జహీరాబాద్ టౌన్: బంగ్లాదేశ్‌లోని మైనార్టీలపై జరుగుతున్న దాడులను ఆపాలని ఓ బాలుడు వినూత్నంగా నిరసన తెలిపాడు. రాచన్నపేటకు చెందిన నామ అయాంస్ ఎల్‌కేజీ చవుతున్నాడు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉన్న మహాత్ముడి విగ్రహం వద్ద గురువారం ప్లకార్డుతో నిరసన తెలిపాడు.

◆ మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

జహీరాబాద్: మండలంలోని చిరాగ్‌పల్లి గ్రామంలోని కెనరాబ్యాంక్ అధికారులు మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. గురువారం బ్యాంకు ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో 6మంది ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు ఉపకార వేతనాలను వారి ఖాతాల్లో జమచేశారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శైలేష్‌కుమార్, హెచ్‌ఎం రేణుక దేవి, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డితో పాటు కల్పన, విద్యార్థుల తల్లిదండ్రులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

◆ నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలి

పటాన్‌చెరు టౌన్: జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని, ఆతరువాతే పనులు చేపట్టాలని సీపీఎం పార్టీ నాయకుడు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం పటాన్‌చెరు డివిజన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు ఆరు లేన్ల జాతీయ రహదారిని విస్తరించే పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. లింగంపల్లి, అశోక్ నగర్, రామచంద్రపురం, పటాన్‌చెరు, ముత్తంగి, ఇస్నాపూర్, రుద్రారం గ్రామాల్లో చాలా మంది తమ ఇళ్లు, భూములు కోల్పోయారన్నారు. ఎవరికీ నోటీసులు ఇవ్వకుండానే పనులు ప్రారంభించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

◆ విద్యార్థులకు ఆర్థిక సాయం

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లి మండలంలోని ధనసిరి గ్రామానికి చెందిన ఎం.లక్ష్మీకాంత్ పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు. హైదరాబాద్‌లో స్థిరపడిన ఆయన స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం టాపర్‌లుగా నిలిచిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. టిన్త్ విద్యార్థులకు రూ.3500 చొప్పున ముగ్గురికి, రూ.3,750 చొప్పున మరో నలుగురికి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమేష్, ఉపాధ్యాయులు మల్లయ్యస్వామి, జితేందర్, చంద్రశేఖర్, ప్రతాప్ కుల్‌కర్ణి, విజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



◆ సీసీ కెమెరాలు ప్రారంభం

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని మాసాన్‌పల్లిలో గురువారం సీసీ కెమెరాలు ప్రారంభించారు. దాత శాంత డెవలపర్స్ అధినేత దారం సంజయ్‌కుమార్ సహకారంతో గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంఈఓ శంకర్ కెమెరాలు ప్రారంభించారు. అనంతరం దాత సంజయ్‌కుమార్‌ను గ్రామస్తులు సన్మానం చేసి అభినందించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ వల్లురి గోపాల్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విశ్రాంత ఆర్మీ ఉద్యోగులకు సన్మానం

నారాయణఖేడ్: పట్టణంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం క్లబ్ ఖేడ్ ప్రాంత ఇన్‌చార్జి సంతోష్, అధ్యక్షులు శ్వేత, లావణ్య, భాస్కర్‌లతోపాటు సభ్యులు విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు కిషన్, కిరణ్ కుమార్‌లను ఘనంగా సన్మానించారు.



విశ్రాంత ఆర్మీ ఉద్యోగులను సన్మానిస్తున్న ఇంపాక్ట్ క్లబ్ బాధ్యులు

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

దుబ్బాకరూరల్: స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మండలంలోని అప్పనపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చిలుకోటి రమేశ్ రెడ్డి ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాల్‌రెడ్డి, గ్రామస్తులు పోచాద్రియాదవ్, చిర్ర తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం

సిద్దిపేటజోన్: మంద కృష్ణ చిత్ర పటానికి స్థానిక 15 వార్డులో అంబేడ్కర్ యువజన సంఘం ప్రతినిధులు గురువారం క్షీరాభిషేకం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 యేళ్లుగా పోరాటం చేసిన మందకృష్ణ వల్లే సాధ్యమైందని సంఘం నేతలు రాజయ్య, యాదయ్య తదితరులు పేర్కొన్నారు.

నివాళి



రుద్రారంలో నివాళులు అర్పిస్తున్న కురుమసంఘం బాధ్యులు

నారాయణఖేడ్: మండలం పరిధిలోని రుద్రారం గ్రామంలో గురువారం కురుమ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులైన క్రాంతివీర సాంగోలిరాయన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. సాంగోలిరాయన్న చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. బీజేపీ మండలాధ్యక్షుడు సిందోల్ దశరథ్, మారుతి, భూంగొండ, అడవిగొండ, విష్ణు, ప్రవీణ్, సురేష్, ఏగొండ, చింటు, అరవింద్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ విద్యార్థినిలకు ఆర్థిక సాయం

జహీరాబాద్ టౌన్: మండలంలోని మల్‌చెల్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎస్సీ ఎస్టీ, బీసీ పేద విద్యార్థినిలకు స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్ పట్లోళ అరవింద్ గురువారం ఆర్థిక సాయం అందజేశారు. స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగదు ఇచ్చారు. 3 నుంచి 5వ తరగతి చదువుతున్న వారికి ఒక్కొక్కరికి రూ.3 వేలు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థినిలకు రూ. 5వేల చొప్పన పంపిణీ చేశారు. సామాజిక బాధ్యతలో భాగంగా పేద విద్యార్థులకు ఆర్థిక సహయం అందజేశామని మేనేజర్ తెలిపారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు తులసీరాంరాథోడ్, హెచ్‌ఎం అనిత, సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి, ప్రత్యేక అధికారి ప్రవీణ, కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న కెనరా బ్యాంక్ మేనేజర్ అరవింద్

రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు

జహీరాబాద్: బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావుకు, నాయకులకు బ్రహ్మకుమారి సంస్థ నిర్వాహకురాలు ఉషా బహెన్ సభ్యులతో కలిసి రాఖీలు కట్టారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, ఎస్ఐ కాశీనాథ్‌లతో పాటు పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డికి రాఖీ కడుతున్న బ్రహ్మకుమారి ఉషా బహెన్